# దేవుడు చెడు విషయాల నుండి మంచిని రాబట్టుతాడు

**ప్రార్థన :** "ప్రియ ప్రభువా, నిన్ను నమ్మేవారికి అన్ని విషయాలు మేలు నిమిత్తమై ఎలా సమకూడి జరుగుతాయో పిల్లలకు వివరించడానికి ఈ అధ్యయనం తోడ్పడేలా సహాయం చేయి"

క్రింద ఇవ్వబడిన వాటిలో ఏదైనా ఒక అభ్యాస క్రియను గానీ లేదా అన్నింటినిగాని ఎన్నుకొండి.



ఒకవేళ వీలైతే పై చిత్రానికి పిల్లలు రంగులు వేసేలా చూడండి.

**అపొస్తలుల కార్యములు 27:13-28:10**లోని కథను ఒకపెద్ద అబ్బాయి/అమ్మాయి చెప్పాలి లేదా చదవాలి. కీడు జరిగిన సందర్భంలో లేదా చెడు రోజులలో కూడ ఈ లోకంలోకి శుభవార్తను మరియు ఆశీర్వాదాలను తీసుకొని రావడానికి దేవుడు తన బిడ్డలనెలా ఉపయోగించు కొంటాడో ఈ కథ తెలియజేస్తుంది.

పిల్లలను క్రింది **ప్రశ్నలడగండి.**

- ఓడలోని వారెవ్వరూ తుఫానువల్ల మరణించరని పౌలుకు ఎలా తెలుసు? *(అ॥కా॥ 27:23-25 చూడండి)*
- పౌలు విషయంలో దేవుని ప్రణాళిక ఏమిటి? *(27:24వ చూడండి)*
- మాల్టా (మెలితే) దీవి వాసులు పౌలును దేవుడని ఎందుకు భావించారు? *(28:5-6వ వచనాలు చూడండి)*
- తమ ద్వీపానికి స్వస్థత తీసుకొని వచ్చినందును బట్టి (మెలితే) మాల్టా వారు పౌలుకు ఏ విధంగా కృతజ్ఞత చెల్లించారు? *(28:10వ వచనం చూడండి)*
- పౌలుకు సంభవించిన కీడును ఇతరులకు మేలు కలిగేలా దేవుడెలా వాడుకొన్నాడు?

**పౌలు ప్రయాణించిన ఓడ బద్దలైన కథలోని కొన్ని భాగాలను నాటికగా ప్రదర్శించండి.**

పిల్లలు ఈ నాటికను కొందరు పెద్దల సహాయంతో సంఘ ఆరాధనలో ప్రదర్శించడానికి సంఘ పెద్దలతో కలిసి ఏర్పాట్లు చేయండి. అన్ని పాత్రలు ధరించడానికి సరిపడినంత మంది పిల్లలు లేనట్లయితే ఇరుగుపొరుగు పిల్లల సహాయం కోరండి. వారు క్రీస్తును కనుగొనేలా చేయడానికి ఇది చక్కని మార్గం. పిల్లలు తమ సంభాషణలలోని ప్రతి పదాన్ని కంఠస్థం చేయనవసరంలేదు. వారు చెప్పవల్సిన మాటల అర్థాన్ని ముందు గ్రహించేలా చేయండి. తర్వాత వారి స్వంత మాటలలో దానిని చెప్పవచ్చు.

పెద్ద పిల్లలుగానీ లేదా పెద్దవారుగానీ క్రింది పాత్రలు ధరించాలి.

- **కథకుడు :** కథను సంక్షిప్తంగా చెప్పి పిల్లలు ఎప్పుడు ఏం పలకాలో, ఏం చేయాలో జ్ఞాపకం చేయాలి.
- **పౌలు**
- **పొప్లి :** పౌలును తన ఇంటికి ఆహ్వానించిన వ్యక్తి.

చిన్న పిల్లలు క్రింది పాత్రలు ధరించవచ్చు.

- **ఓడ నాయకుడు** (కెప్టెన్)
- **ప్రయాణికులు**
- **మాల్టా** (మెలితే) ద్వీపవాసులు (చలి మంటవద్ద గుమిగూడిన జనం)

### నాటిక - మొదటి అంకం : తుఫాను (అ॥కా॥ 22:13-30)

**కథకుడు :** అ॥కా॥ 27:13-30లోని కథ మొదటి భాగాన్ని కంఠతా చెప్పవచ్చు లేదా చదివి వినిపించవచ్చు తర్వాత "ప్రయాణీకులేదో అరుస్తున్నారు వినండి" అనాలి.

**ప్రయాణీకులు :** "అమ్మో తుఫాను!" "మనమంతా చచ్చిపోతాం!" అని కేకలు వేయాలి.

**కథకుడు :** పౌలు ఏమని అరుస్తున్నాడో వినండి.

**పౌలు :** ప్రయాణీకులారా మీరు భయపడవద్దు, ఓడను విడిచిపోవద్దు. మనమందరమూ తప్పక బ్రతుకుతాం. ఎందుకంటే దేవుడుద్దేశించిన పనిని నేను చేయవల్సి ఉంది.

### నాటిక - రెండవ అంకం : ఓడ బద్దలగుట (అ॥కా॥ 27:31-44)

**కథకుడు :** అ॥కా॥ 27:31-44 ఆధారంగా కథలోని రెండవ భాగాన్ని చెప్పాలి. తర్వాత "ఓడ నాయకుడేదో అంటున్నాడు వినండి" అనాలి.

**ఓడ నాయకుడు :** "మనం మునిగిపోతున్నాం! పలకలను, ఓడ చెక్కలను అందిపుచ్చుకొని తీరానికి ఈదుకొని వెళ్ళండి"

### నాటిక - మూడవ భాగం : పాము మరియు చలిమంట (అ॥కా॥ 28:1-6)

**కథకుడు :** అ॥కా॥28:1-6 నుండి కథయొక్క మూడవ భాగం చెప్పాలి. తర్వాత "ప్రజలేమని అరుస్తున్నారో వినండి" అనాలి.

**ప్రజలు :** చలిమంట దగ్గర కూర్చున్నట్టుగా కూర్చొని "చూడు విషసర్పం అతన్ని కాటువేసింది" "అతడు దాన్ని మంటలో విదిలించేశాడు" "అరే అతని చేతికి వాపేమీరాలేదు"

**పొప్లి :** ఆ విషసర్పం నీకు ఏ హానికలిగించకపోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది. నీ దేవుడెంతో గొప్పవాడు దయచేసి మా ఇంటికి రండి.

### నాటిక - నాల్గవ భాగం : పొప్లి తండ్రి స్వస్థత పొందుట (అ॥కా॥ 28:7-10)

**కథకుడు :** కథలోని నాల్గవభాగం అ॥కా॥28:7-10నుండి చెప్పాలి. మాల్టా (మెలితే) ద్వీపవాసులు ఏమని అరుస్తున్నారో వినండి.

**ప్రజలు :** "అతని దేవుడు మా నాయకుని తండ్రిని స్వస్థపర్చాడు" దయచేసి అనారోగ్యంతో ఉన్న మా అమ్మ దగ్గరకు వచ్చి ప్రార్థించండి" నా సోదరుని కోసం ప్రార్థించండి.

**కథకుడు :** నాటిక అయిపోయిందని చెప్పండి శ్రద్ధగా చూసినందుకు మరియు విన్నందుకు పిల్లలకు మరియు పెద్దలకు కృతజ్ఞతలు చెప్పండి.

మన జీవితంలో జరిగే బాధాకర సంఘటనలను మేలు కలిగించేవిగా దేవుడెలా మారుస్తాడో వివరించే ఉదాహరణలు చెప్పమని అడగండి. (పిల్లలు మరియు పెద్దలు వివిధ ఉదాహరణలు చెప్పేలా చూడండి)

సంఘంలోని ప్రధాన నాయకునితో కలిసి పిల్లల కొరకు క్రింది ఏర్పాట్లు చేయండి.

- ఆరాధన సమయంలో పెద్దల ముందు నాటిక ప్రదర్శించడానికి.
- ఈ పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను పిల్లలు పెద్దలనడగడానికి.
- వారు సిద్ధపర్చుకొన్న పద్యంగానీ లేదా మరేదైనా విషయాన్ని గానీ ప్రదర్శించడానికి.



**కంఠత వాక్యం** రోమా 8:28

మంటలో పడుతున్న పాము పటాన్ని గీయండి. పెద్ద పిల్లలు చిన్నపిల్లలకు ఈ విషయంలో సహాయపడాలి. ఆ తర్వాత జరిగే ఆరాధన సమయంలో పిల్లలు తాము గీసిన పటాలను పెద్దలకు చూపించాలి. దేవుడు సాతానును ఓడించడాన్ని అవి వివరిస్తున్నాయని చెప్పాలి.

**కవిత :** కీర్తనలోని ఈ మూడు వచనాలను పిల్లలు కంఠతా చెప్పాలి.

"దేవా జలములు నా ప్రాణముల మీద పొర్లుచున్నవి నన్ను రక్షింపుము

    నిలుకయియ్యని అగాధమైన దొంగ ఊబిలో నేను దిగిపోవుచున్నాను.

అగాధజలములో నేను దిగబడి యున్నాను.

    వరదలు నన్ను ముంచివేయుచున్నవి.

నేను మొరపెట్టుటచేత అలసియున్నాను నా గొంతుకెండిపోయెను.

    నా దేవుని కొరకు కనిపెట్టుటచేత నా కన్నులు క్షీణించిపోయెను.

పెద్దపిల్లలచేత ఒక కవిత లేదా పాట వ్రాయించండి. చెడు సంఘటనల నుండి దేవుడు మంచినెలా రాబడతాడో వివరించే ఒక ఉదాహరణను తమ జీవితం నుండి కానీ లేదా ఇతరుల జీవితంలో చూచిన సంఘటనల నుండి గానీ వివరించమనండి.

**ప్రార్థన :** ప్రియమైన దేవా, మా జీవితాలలో జరిగే చెడు సంఘటనలను మాకు మేలుకరమైనవిగా నీవు మారుస్తావనీ వాటి నుంచి మంచిని రాబడతావనీ నమ్ముతున్నాము. కష్ట సమయాలలో కూడ నిన్ను సంతోషంగా సేవించడానికి సహాయం చేయి. యేసు పేరట అడుగుచున్నాం. ఆమెన్".

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net